క్లుప్తంగా

రూ.4 లక్షల విలువైన మద్యం స్వాధీనం



నిందితులు, మద్యం బాటిళ్లతో అధికారులు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): రాజమహేంద్రవరంలోని ప్రకాశం నగర్ ప్రాంతంలో శుక్రవారం మధ్యాహ్నం నార్త్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రెడ్డి త్రినాథ్, సిబ్బంది డెకాయ్ ఆపరేషన్ నిర్వహించారని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సీహెచ్ లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరిని అరెస్టు చేసి, వారి నుంచి 112 ఫుల్ బాటిళ్ల ఎన్‌డీపీఎల్ (నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్) మద్యం, ఒక స్కూటర్ స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆ మద్యం విలువ రూ.4 లక్షలు ఉంటుందని తెలిపారు. ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించామన్నారు.

డాక్టర్ విజయ భాస్కర్‌కు ఐఎంఏ అవార్డు



అవార్డు అందుకుంటున్న విజయ భాస్కర్

కంబాలచెరువు: స్థానిక నేత్ర కంటి ఆసుపత్రి వైద్యుడు పిడుగు విజయ భాస్కర్ ప్రతిష్టాత్మక ఐఎంఏ నేషనల్ అప్రిషియేషన్ అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన ఐఎంఏ నాటకాన్ 2024 ఉత్సవ్‌లో నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ అశోకన్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో 1,25,000కు పైగా కంటి ఆపరేషన్లను క్రిస్టియన్ మిషనరీ, లయన్స్ హాస్పిటల్స్, నేత్ర కంటి ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలు, కుష్ఠు వ్యాధిగ్రస్తులకు ఆయన నిర్వహించారు.

పేకాడుతున్న ఐదుగురి అరెస్ట్

సీతానగరం: రఘుదేవపురం శివారున పేకాడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేశామని హెడ్ కానిస్టేబుల్ వాసంశెట్టి శ్రీను శుక్రవారం తెలిపారు. వారి నుంచి రూ.550 స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై కేసు నమోదు చేశామని, కోర్టులో హాజరుపర్చుతామన్నారు.

నర్సరీల ఫోన్ నంబర్లు

సత్యనారాయణ నర్సరీ గార్డెన్స్	94403 18373
సత్యదేవ	93940 89571
వీరహనుమాన్	94401 76254
సత్యనారాయణ	93939 11199
అంబికా	93911 16111
వెంకటసూర్య	99596 97999
సత్యజానకి దుర్గ	93488 85859
విజయదుర్గా	93979 22226
సాయిరామకృష్ణ	94901 67345
శివపార్వతి	98496 95729
తారకజయలక్ష్మి	0883 2453496
ఓం సాయిరామ్	99637 15415
మురళీకృష్ణ	99089 89205
సత్య భాస్కర	94403 95494
వరలక్ష్మి	94403 32989
గౌతమి	94404 90209
దుర్గా ప్రసన్న	93463 14808
లక్ష్మీ	99633 46686
కేదార్‌నాథ్	99892 42413
రంగనాథ్	95736 22999
సాయిరామ్	97013 03991
సత్యసూర్య	94411 43695
జ్యోతి	98660 45378
సూర్యలక్ష్మి	94406 69084
శాంతి	98663 67899
దుర్గామణికంఠ	99497 55666
అనంతలక్ష్మి	98660 00339
వీర వెంకట సత్యనారాయణ	94408 64591
సాయిసత్య	91776 79597
రామాంజనేయ	99664 88419

సినిమాలు



శ్యామల	: మ్యాక్స్
సూర్యమినీ	: ముఫాసా
సూర్యప్యాలెస్	: యువ
స్వామి	: ముఫాసా
శివజ్యోతి	: పుష్ప-2
అనుశ్రీ	: శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్
రాజా	: పుష్ప-2
ఊర్వశి	: డ్రింకర్ సాయి
మేనక	: బేబీ జాన్
రంభ	: ముఫాసా
కుమారి	: ముఫాసా
అప్సర	: పుష్ప-2
అశోక	: బచ్చలమల్లి
నామవరం	
వీఎస్ మహల్	: పుష్ప-2
ధవళేశ్వరం	
మురళీకృష్ణ	: పుష్ప-2
కడియం	
వెంకటసూర్య	: ముఫాసా, పుష్ప-2

హోరెత్తిన పోరుబాట



ఈపీడీసీఎల్ ఏఈకి వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు వేణు, మాజీ ఎంపీ భరత్ రామ్



వై.జంక్షన్‌లో ఆందోళన చేస్తున్న ఆకుల వీర్రాజు, నందెపు శ్రీనివాస్ తదితరులు

- విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన
- వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ర్యాలీ
- కూటమి తీరుపై మాజీ మంత్రి వేణు, మాజీ ఎంపీ భరత్‌రామ్ ధ్వజం
- ఎస్ఈ కార్యాలయంలో వినతిపత్రం అందజేత

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ వైఎస్సార్ సీపీ చేపట్టిన పోరుబాట విజయవంతమైంది. ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించారు. దీనికి తోడు నిత్యావసరాలు, ఇతర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. తాజాగా విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచేసి ప్రజలపై మోయలేని భారం వేశారు. వీటిని తగ్గించాలంటూ వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం నిరసన తెలిపారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలో కోటిపల్లి బస్టాండ్ నుంచి గోదావరి గట్టున ఉన్న విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం వరకూ భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ పార్టీ శ్రేణులతో కలిసి నిరసన తెలిపి, విద్యుత్ శాఖ డీఈకి వినతిపత్రం అందజేశారు.

బాదుడు గ్యారెంటీ

మాజీ మంత్రి వేణు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రూ.15,840 కోట్లు విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపిందన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గారెంటీ కాదని, బాబు షూరిటీ బాదుడు గ్యారెంటీ అని నిరూపించారన్నారు. ప్రజలపై పన్నుల భారం, విద్యుత్ చార్జీల పెంపు, అప్పులే చంద్రబాబు సంపద సృష్టా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజలపై భారం వేశారన్నారు. తక్షణమే ప్రజలపై వేసిన విద్యుత్ చార్జీల భారాన్ని ఎత్తి వేయాలని, ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నక్కా రాజబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు (బాబు), న్యాయవాది గొందేశి శ్రీనివాసులు రెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు రాజమౌళి, తాటికొండ విష్ణుమూర్తి, తాడాల చక్రవర్తి, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు ముద్దాల అను, వివిధ కార్పొరేషన్ల మాజీ డైరెక్టర్లు అంగాడి సత్యప్రియ, దేవులపల్లి సరితారాణి, మాజీ సొసైటీ అధ్యక్షుడు బొప్పన సుబ్బారావు, మాజీ సర్పంచ్‌లు అత్తిలి భీమ శంకరం, సాపిరెడ్డి సూరిబాబు, మాజీ ఎంపీటీసీలు నక్కా శ్యాంబాబు, బుడ్డిగ వీర వెంకట్రావు గౌడ్, పార్టీ నేతలు ఈలి గోపాలం, కొత్తపల్లి శివాజీ, పిన్నమరెడ్డి సూర్యచంద్రం, యెనుముల త్యాగరాజు, .ఊటుకూరి శైలజ, డాక్టర్ సత్యగిరి పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు తక్షణం తగ్గించాలి

రాజమహేంద్రవరం సిటీ: విద్యుత్ చార్జీలు పెంచబోనని ఎన్నికల ముందు చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రజలపై 15 వేల కోట్ల రూపాయల భారం మోపడం దారుణమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా స్థానిక ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులతో కలిసి నిరసన చేపట్టారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భరత్ రామ్ మాట్లాడుతూ గతంలో విద్యుత్ చార్జీలు పెంచినప్పుడు, ఆందోళన చేసిన ప్రజలపై కాల్పులు జరిపించి ముగ్గురు ప్రాణాలు కోల్పోవడానికి చంద్రబాబు కారణమయ్యారన్నారు. ఈ ఉదంతాన్ని ప్రజలెవరూ మర్చిపోలేదన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను భేషరతుగా తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక గడిచిన ఏడు నెలల్లో ఒక్క పథకం కూడా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, పార్లమెంట్ కో ఆర్డినేటర్ గూడూరి శ్రీనివాస్, డాక్టర్ అనసూరి పద్మలత, మార్తి లక్ష్మి, పోలు విజయలక్ష్మి, సంకిస భవానీ ప్రియ, కానుబోయిన సాగర్, మార్తి నాగేశ్వరరావు, మజ్జి అప్పారావు, కాటం రజనీకాంత్, బిల్డర్ చిన్నా, దాసి వెంకట్రావు, నక్కా శ్రీనగేష్, అడపా శ్రీహరి, గుర్రం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై పెనుభారం

చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంచి, సామాన్య ప్రజలపై పెనుభారం మోపిందని డీసీసీబీ మాజీ అధ్యక్షుడు ఆకుల వీర్రాజు అన్నారు. వై.జంక్షన్‌లోని విద్యుత్ కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ నగర మాజీ అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఆకుల వీర్రాజు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ చార్జీలు పెరిగితే గగ్గోలు పెట్టిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చిన వెంటనే సామాన్యుల నడ్డి విరిచేలా విద్యుత్ చార్జీలు పెంచడం దారుణమన్నారు. నందెపు శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను మోసం చేసిందన్నారు. అనంతరం విద్యుత్ అధికారులకు పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌తో కలసి వినతి పత్రం అందించారు. పార్టీ నాయకులు మాసా రామజోగ్, పెంకే సురేష్, గుడిమెట్ల వెంకటరెడ్డి (బాలాజీ రెడ్డి), అడపా అనిల్ కుమార్, కుక్కా తాతబ్బాయి, కస్సే రాజేష్ పాల్గొన్నారు.

పరీక్షా పే చర్చలో అందరూ రిజిస్టర్ అవ్వాలి



వెబెక్స్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు

కంబాలచెరువు: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ త్వరలో నిర్వహించనున్న పరీక్ష పే చర్చా కార్యక్రమంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు ఆరు నుంచి పది తరగతుల విద్యార్థులు, తల్లిదండ్రులు విధిగా నమోదవ్వాలని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కంది వాసుదేవరావు ఆదేశించారు. స్థానిక విద్యాశాఖ కార్యాలయం నుంచి జిల్లాలోని డీవైఈవోలు, ఎంఈవోలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో శుక్రవారం వెబెక్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ తొమ్మిది గంటలలోపు హాజరును ముఖ ఆధారిత ఆండ్రాయిడ్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. విద్యార్థుల హాజరును 9.30 గంటల్లోపు ఆన్‌లైన్ చేయాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను సమర్థంగా చేపట్టాలని, విద్యార్థులందరూ పాఠశాలలోనే భోజనం చేసేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం నూరుశాతం సిలబస్ పూర్తి చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు అన్ని తరగతుల ఉపాధ్యాయుల పనితీరును పరిశీలిస్తూ, నివేదిక తమ వద్ద ఉంచుకోవాలన్నారు. పాఠశాల రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు.

వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ

కంబాలచెరువు: ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ డి.నరసింహ కిశోర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ గంజాయిపై ఉక్కుపాదం మోపాలని, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెట్టాలన్నారు.ఎప్పటికప్పుడు రికార్డులను అప్‌డేట్‌గా ఉంచాలన్నారు. స్టేషన్ సిబ్బందితో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయన వెంట డీఎస్పీ రమేష్‌బాబు. సీఐ మురళీకృష్ణ ఉన్నారు.

మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు



మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న మాజీ మంత్రి వేణు, షర్మిలారెడ్డి తదితరులు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. కోటిపల్లి బస్టాండ్ సెంటర్‌లో శుక్రవారం సంతాప కార్యక్రమం నిర్వహించారు. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి వేణు, పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నక్కా రాజబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు(బాబు), ప్రముఖ న్యాయవాది గొందేశి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం సిటీ: మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సూచకంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ మృతి నేపథ్యంలో ప్రభుత్వం ఏడు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించిందన్నారు.

కడియం: ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి మన్మోహన్ సింగ్ అందించిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ రూరల్ కో ఆర్డినేటర్ తాడాల కొండరాజు అన్నారు. బుర్రిలంక గ్రామంలో మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బాధ్యతాయుతంగా వ్యవహరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కేతన్ గార్గ్

రాజమహేంద్రవరం సిటీ: వివిధ స్థాయిలలో ఉన్న భవన నిర్మాణ అనుమతులకు ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులపై సంబంధిత సిబ్బంది, లైసెన్సు సర్వేయర్లు బాధ్యతగా వ్యవహరించాలని నగర పాలక సంస్థ కమిషనర్, రుడా వైస్ చైర్మన్ కేతన్ గార్గ్ ఆదేశించారు. నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తుకు నిర్దేశిత సమయంలో అనుమతులు మంజూరు చేయాలన్నారు. సహేతుకంగా లేని కారణాలతో కాలయాపన చేస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. సమావేశంలో సిటీ ప్లానర్ జి.కోటయ్య, డిప్యూటీ సిటీ ప్లానర్ సీహెచ్ సత్యనారాయణరాజు, ప్లానింగు ఆఫీసర్ ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో కదం తొక్కిన ఎర్రసైన్యం



ర్యాలీలో పాల్గొన్న సీపీఐ నాయకులు రామకృష్ణ, వనజ, మధు

ప్రకాశం నగర్: సీపీఐ శత వసంతాల వేడుక సందర్భంగా శుక్రవారం ఎర్రసైన్యం కదం తొక్కింది. సీపీఐ కార్యాలయం నుంచి వందల మంది రెడ్ షర్ట్స్ వలంటీర్లు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పాల్గొన్నారు. తాడితోట, బైపాస్ రోడ్, స్వామి థియేటర్, దేవీచౌక్, గోకవరం బస్టాండ్ మీదుగా సుబ్రహ్మణ్య మైదానానికి ర్యాలీ చేరుకుంది. అక్కడ జరిగిన బహిరంగ సభలో రామకృష్ణ మాట్లాడుతూ సీపీఐ ఎల్లప్పుడూ ప్రజల పక్షాల పోరాటం చేస్తుందన్నారు. అక్కినేని వనజ మాట్లాడుతూ పార్లమెంట్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను హోంమంత్రి అమిత్ షా అవమానించారన్నారు. ఆయన వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ ఈ నెల 30న దేశ వ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో నిరసనలు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చంద్రబాబు మర్చిపోయారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.15,486 కోట్ల భారం ప్రజలపై మోపారన్నారు. సెకీతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న విద్యుత్తు కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయడానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి వి.కొండలరావు జట్లు లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సప్ప రమణ పాల్గొన్నారు.

ఏజెన్సీలదే ఇసుక రీచ్‌ల పర్యవేక్షణ



మార్గదర్శి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రశాంతి తదితరులు

రాజమహేంద్రవరం సిటీ: ఇసుక రీచ్‌ల నిర్వహణ బాధ్యతలు చేపట్టిన ఏజెన్సీలే పర్యవేక్షణ బాధ్యత తీసుకోవాలని, అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులపై వారే కేసులు పెట్టాలని కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఇసుక న్యూపాలసీ విధానంలో జిల్లాలో 17 ఓపెన్ రీచ్‌లలో 1,46,249 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులోఉండగా, ఇప్పటి వరకూ 47,755 మెట్రిక్ టన్నులు వినియోగించడం జరిగిందన్నారు. చిడిపి 1, కాకరపర్రు 1, కుమారదేవం 13,1,2, ములకల్లంక - కాటవరం 9 ఓపెన్ రీచ్‌లు మునిగి పోవడం, ర్యాంపు పనులు జరుగుతున్న దృష్ట్యా కార్యకలాపాలు చేపట్టక పోవడంపై జాయింట్ కమిటీ క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నివేదిక అందజేయాలన్నారు. జిల్లాలో కొత్తగా ఆరు ఓపెన్ రీచ్‌లను గుర్తించడం జరిగిందన్నారు.

పుస్తక ఆవిష్కరణ

భారతీయ లఘు పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు (సిడ్బి) రూపొందించిన మార్గదర్శి పుస్తకాన్ని కలెక్టర్ పి. ప్రశాంతి, రీజినల్ డిప్యూటీ మేనేజర్ టి.విద్యాసాగర్ తదితరులు ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు సిడ్బి ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మహిళలకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన శిక్షణ, కౌన్సెలింగ్, మార్గదర్శక కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు.

10, 11 తేదీల్లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పర్యటన

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు జనవరి 10, 11వ తేదీలలో పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటన చేయనున్నారని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో సమన్వయశాఖల అధికారులు, ఎస్పీతో సమీక్ష నిర్వహించారు. వారు పర్యటించే రెండు రోజులు చేయాల్సిన ఏర్పాట్లను వివరించారు.

క్రూసిబుల్ పరిశ్రమల అభివృద్ధికి కృషి



జ్యోతి వెలిగిస్తున్న మంత్రి దుర్గేష్ తదితరులు

రాజమహేంద్రవరం సిటీ: దేశంలో ప్రసిద్ధి చెందిన రాజమహేంద్రవరం మూసల (క్రూసిబుల్) పరిశ్రమల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. ఈ పరిశ్రమలు ఏర్పాటు చేసి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఆల్ ఇండియా గ్రాఫైట్ అండ్ క్రూసిబుల్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్‌ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు వేడుకలు నిర్వహించారు. నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం ముగింపు కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ వందేళ్లుగా ఉన్న పరిశ్రమలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. సంక్రాంతి తరువాత క్రూసిబుల్ పరిశ్రమల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానన్నారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మజ్జి అనంతరెడ్డి, దండు సాంబమూర్తి మాట్లాడుతూ 1924 నుంచి ఇప్పటి వరకూ వందేళ్లలో క్రూసిబుల్ (మూసల) పరిశ్రమలను ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని, కష్టాలను ఎదుర్కొంటూ ముందుకు నడుపుతున్నామన్నారు. ప్రస్తుతం 40 మంది మాత్రమే క్రూసిబుల్ వ్యాపారాలు చేస్తున్నారని, తమిళనాడు నుంచి ఏడాదికి 600 టన్నుల ముడి సరుకు ఇప్పించడంతో పాటు, ఒక సాంకేతిక సలహాదారుడిని ప్రభుత్వం నియమించాలని కోరారు. పరిశ్రమలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా చాలా మంది ఆధారపడి జీవిస్తున్నారని, స్థలాలు కేటాయించడంతో పాటు 18 శాతం ఉన్న జీఎస్‌టిని 12 శాతానికి తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, అసోసియేషన్ సభ్యులు మజ్జి వెంకటరమణ రెడ్డి, సింహాచలం పాల్గొన్నారు.

మార్కెట్‌కు పండగ కళ

- కిటకిటలాడుతున్న దుకాణాలు
- తరలివస్తున్న కొనుగోలుదారులు



కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న మెయిన్ రోడ్డు



అమ్మకానికి సిద్ధంగా ఉన్న రంగులు

ప్రకాశం నగర్: పండగల నేపథ్యంలో మార్కెట్‌కు నూతన ఉత్సాహం వచ్చింది. క్రిస్మస్ సందర్భంగా నెలకొన్న సందడి కొనసాగుతోంది. త్వరలో కొత్త సంవత్సరం, సంక్రాంతి రానున్నాయి. గరంలోని ప్రధాన మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికేందుకు నగర వాసులు సమాయత్తమవుతున్నారు. వ్యాపారులు ముందస్తుగానే తమ అమ్మకాలకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకున్నారు. ఫ్లవర్ బొకేల షాపుల యాజమానులు, వివిధ రకాల పండ్ల వ్యాపారులు, బేకరీ, స్వీట్ దుకాణాల యాజమానులు ముందస్తుగానే ఆయా ఉత్పత్తులను దిగ్గుమతి చేసుకుని అమ్మకాలకు సిద్ధమయ్యారు. అలాగే ఇంటి ముందు వేసే ముగ్గుల కోసం రంగులను కూడా సిద్ధం చేశారు.

ఎక్కడ చూసినా డిస్కౌంట్లే..

మెయిన్ రోడ్డు, కోటగుమ్మంతో పాటు నగరంలో పలు వస్త్ర దుకాణాలు కొనుగోలుదారులతో కళకళలాడుతున్నాయి. హోల్‌సేల్ వ్యాపార ప్రాంతమైన తాడితోట మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్, చందన మార్కెట్ వంటి వాణిజ్య సముదాయాలు రద్దీగా మారాయి. పలు కార్పొరేట్ వ్యాపార సంస్థలు వస్త్రాల కొనుగోలుపై ప్రత్యేక ఆఫర్లు ప్రకటించాయి. భారీ డిస్కౌంట్లు, లక్కీ డ్రాలు తీస్తున్నాయి. బహుమతులుగా కార్లు, బంగారు నక్లెస్‌లను ప్రకటించాయి.

ఆశించిన స్థాయిలో లేవు



గతంతో పోలిస్తే ఇప్పుడు ఉన్న వ్యాపారాలు ఆశించిన స్థాయిలో జరగడం లేదు. గతంలో డిసెంబర్ మొదటి వారం నుంచి సంక్రాంతి పండగ వరకు వ్యాపారం చాలా జోరుగా ఉండేది. రిటైల్ వస్త్ర వ్యాపార రంగంలోకి కార్పొరేట్ సంస్థలు వచ్చేశాయి. ఫ్లిప్ కార్ట్, అమెజాన్ తదితర ఆన్‌లైన్ షాపింగ్ యాప్‌లలో యువత వస్త్రాలు కొనుగోలు చేస్తున్నారు. దీంతో రిటైల్ వ్యాపార రంగం ఒడిదొడుకులు ఎదుర్కొంటోంది.

– సత్యనారాయణ, వస్త్ర వ్యాపారి